...డా తెలియకపోవచ్చు! ...అనుకుంటూ వుంటాను - ...దిగి యీ భూలోకంలో అవతరించిన ఏ మైత్రేయో, గారో అయి వుంటుంది యీ కమల అని

"నిశ్చబ్దపు క్షణాల్లో రెండు మూడు క్షణాలు యిరుక్కుపోయాయి తరువాత మొహంమీదికి కృతక విచారం తెచ్చుకుంటూ మెల్లిగా అన్నాను.'

"కాని కమలా ప్రోస్టింగు అవగానే ...అగౌరవంగా ఆత్మాభిమానం దెబ్బ తిన్నట్టుగా వుంది" ఇది నేను కమలమీద ప్రయోగించిన కడపటి అస్త్రం కనీసం సన్ను గురించి అయినా కమల యిప్పుడు ...కనపర్చాలి - సాంత్వన వాక్యాలు పలకాలి కాదా మరి నా కష్టసుఖాలలోనూ, గౌరవాగౌరవాల లోనూ ఆమెకూ వాటా వున్నదిగదా మరి

ఆమె ఎంతో ధీమాగా నవ్వి అన్నది

"...ంతలేక ప్రోస్టింగు యిచ్చినవాళ్లదే ఆ నామర్దా అంతాను"

...మధురవాణి గుర్తుకు వచ్చింది.

కమల మాటకే అందుకొని అన్నది

"ఎందుకూ, మా వూళ్ళో రెడ్డెమ్మగారి అల్లుడు బి. ఏ. చదువూ వుద్యోగం దొరక్క పెళ్ళాన్ని పుట్టింటికి తోలేశాడు నిలుగురూ వుమ్మేస్తే దేశం వదిలిపెట్టి"

"దపాయించాడు' అందుకున్నాను

కమల చెప్పినవిషయం చాలా శోచనీయమైనది అటువంటివాడు పెళ్ళి ఎందుకు చేసుకున్నాడు? చేసుకున్నాడుపో! హరిశ్చంద్రుడిలా భార్యతో నేపోక, ఒక్కడే ఎందుకు కొందిశీకుడయ్యాడు తను చదివిన చదువూ, తను కట్టుకొన్న గాలి మేడలూ, తను బ్రతికే బాటా తన్ను చుట్టుముట్టిన పరిస్థితులూ, తనకళ్ళ ఎదుటవున్న సమాజమూ, ఒకదానికొకటి విరుద్ధంగా తిరిగి తనమీదే దాడిచేసే కాలం రాగానే, ఆ వ్యక్తి అసహాయుడై జీవితానికి ఎదురుతిరిగాడు! తను భరించవలసిన యాతన ఒకరు తీసేసేది కాదని తెలిసిన రోగి నిరాశతో తనతల మంచానికి వేసికొట్టుకోటం మనం చాలాసార్లు గమనించే విషయమే! అంతేగాదు తను మునిగి చనిపోవటం నిశ్చయమని తెలిసినవ్యక్తి మునిగిపోతూనే తన్ను రక్షించటానికి వచ్చిన వ్యక్తి కాళ్లు గట్టిగా పటుకోటంకూడా సంభవమే. అదేవిధంగా రెడ్డెమ్మ అల్లుడు కూడా జీవితానికిఎదురుతిరిగి పారిపోయాడు, అతని భార్యను అధోగతిలోకి తోసేసి అయితే అంగుకుగాను అతను ఎంతవరకు నిందార్హుడూ అంటే నామటుకు నేను నిశ్చయంగా చెప్పలేను రెడ్డెమ్మ అల్లుడు అసమర్థుడని యీనాడు లోకం తిట్టుతోంది అతని పెళ్ళినాడు యీ ప్రపంచమే రెడ్డెమ్మ కూతురికి మంచిసంబంధమే చేశాడని స్తుతించింది

"కమలా"

"ఊఁ" చెప్పమన్నట్టుగా తల వూపింది కమల

"రెడ్డెమ్మ అల్లుడు ఏమిచేయగలడు చెప్పు! అతనిమీద దోషారోపణచేసేముందు ఏ విపరీతవిపత్కరపరిస్థితుల్లో అతను, అతనాదిగిన కొంతసుఖాన్నీ సంబంధాన్నీ తెగతెంచుకొని పారిపోయాడో, యీలోకం గమనిస్తే ఎంత బాగుండును"

కమల వక్కక్షణంకూడా ఆలోచించకుండా అన్నది -

"అటువంటివాడు అసలు పెళ్లి ఎందుకు చేసుకున్నాడు - పాశ్చాత్యదేశాల్లో గావల్ను ఒక ఆచారంవుందని విన్నాను ఏమంటే వరుడు స్వయంపోషకుడైతేనే వివాహం చేసుకుంటాడని తల్లితండ్రులు ఆదేశాల్లో తమ పిల్లల పెళ్లిళ్లుచేసేభారం వహించరని కూడా విన్నాను. అయితే యీపద్ధతి మనకు ఎంతవరకూ ఆచరణయోగ్యమూ అంటే నేను సరిగా చెప్పలేను కాని రెడ్డెమ్మ అల్లుడివిషయంలో -" అని చెప్పబోతూవుండగానే

"అవును అది పొరపాటే" అని వప్పుకున్నాను

కమల అందుకొనిఅన్నది గదా

"చేసుకున్నాడుపోండి ఒకతప్పు సరిదిద్దుకోలేక మరోతప్పు ఈ తప్పుల మూలంవల్ల ఆ అమ్మాయి కన్నవారింటి దగ్గరపడే కష్టాలు పగవాడికికూడా వద్దు బాబూ" కమలమొహం వైవర్ణ్యంపొందింది "రెడ్డెమ్మకూతురికి బహుశా అక్కడకూడా సుఖం కొడవ అయివుంటుంది ఆమె ఏమి చేయగలదు?

"ఈపరిస్థితుల్లో ఒకనాడు ఆమె నూతిలోదూకి చచ్చిపోవటానికి ప్రయత్నం చేసింది ఏకష్టాలనించి తప్పించుకొని ఆమె యీలోకాన్నుంచిపోవాలని ప్రయత్నించిందో, ఆలోకంలోకి ఆమెను మళ్లీ బలవంతాన లాక్కువచ్చారు - ఒక అపనింద మాత్రం కొత్తగా జతచేర్చుతూ" యింతవరకూ చెప్పి ఆగి కమల ఏదో దిర్ఘంగా ఆలోచించసాగింది

నిర్భాగ్యురాలు ఆమె! ఆమె నా దృష్టిలో నిజంగా ఆనాడే మరణించింది - ఏరోజున ఆమెను బ్రతికించి వెంటనే అపవాదు జతచేర్చి యీ పరాశ్రయ ప్రపంచంలోకి ఆవిడని బలంతాన తెచ్చారో ఆనాడే నిజంగా ఆమె మరణించింది - కాని ఆమె కోరుకున్నట్లు దైహికమరణం ఆమెకి లభ్యమయితే, బాగుండేదేమో!

ఇదే స్త్రీజాతికి ముక్తి అవుతుందా! చాలా కుటుంబాలలో ఆరని చిచ్చులా చెలరేగి ప్రజ్వరిల్లుతున్న యీ సమస్యలని ఎదుర్కోవలసిన రెండు శక్తులూ - ఒకటి భయపడి పారిపోవటం - రెండోది ఆ జ్వాలల్లో దూకి ఆత్మార్పణం చేయటం - యిదేనా యీ సమస్యాపరిష్కారానికి సరియైన మార్గం!

కమల అంటోంది—

"అతను ఏమి చేయాలి అని మీరు అడగవచ్చు మంచిదే ఆ విషయం నేను యింతవరకూ సరిగ్గా ఆలోచించలేదు కాని అతను అనుసరించిన యీ మార్గంమాత్రం కేవల దోషభూయిష్ఠమైనదీ, కాపురుషయోగ్యమైనదీ అంతకంటే అతను యీ సమస్యను సూటిగా ఎదుర్కోటానికి ఎందుకు ప్రయత్నించలేకపోయాడు?"

నేను రెండుమూడు నిముషాలదాకా జవాబు యివ్వలేకపోయాను ఆపైన మెల్లిగా అన్నాను

"నేనూ యీ విషయాన్నిగురించి చాలానాళ్లుగా ఆలోచిస్తూనేవున్నాను చివరికి ఒక నిశ్చయానికి రాలేకపోయానని అంగీకరిస్తున్నాను కాని కమలా! ఒక సంగతిమట్టుకు గుర్తించాను ఏమిటంటే యీ ప్రపంచంలో అనాదినుంచీ చలామణీ అవుతున్న కొన్ని ఆదర్శాలనూ, ఆదేశాలనూ అనుసరిస్తూ ముక్కుకు సూటిగా పోయినవాడూ, పాపభీతీ దైవభక్తీ అని ఆలోచించేవాడూ అదే అట్టివాళ్ల బ్రతుకు భిన్నాభిన్నమవుతోంది అసత్యవాదీ, అన్యాయానికి వెరవనివాడూ సుఖపడుతున్నాడు ఇల్లాంటిది ఎందుకు జరుగుతోందీ అంటే చెప్పలేనుగాని, జరుగుతున్నమాట మాత్రం యథార్థం!"

కమల ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోంది నామాటలు ఆమె గ్రహించిందో లేదో అంతుపట్టలా ఒక్కక్షణం ఆగి ఆమె మెల్లిగా అన్నది

"రెడ్డెమ్మ అల్లుడిసంగతే తీసుకోండి - అతను బి. ఏ. పాస్ అయ్యాడు కాని ఆస్తి అంతా అమ్ముకుని బి ఏ ఎందుకు చదివాడు? అతను బి ఏ అయిన తరువాత యీ సమాజం అతన్ని అసమర్థుణ్ణి చేసిన మాట యథార్థమే అయితే బి ఏ అయ్యేలోపల తన్ను కొరగానివానిగా చేసుకున్న అతనూ సమానంగా నిందార్హుడేగదా!"

ఇంతా చెప్పి కమల, ఆమె భావం నేను గ్రహించానో లేనో అని గాబోల్ను నా వంక చూచింది నిజంగా ఆమె...

